E-KABURU · E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 29-05-2025 (వారం) గురువారం · హైదరాబాద్ పేజీలు–6 · e-kaburu.com



కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!
» 3లో

# నకిలీ పట్టాలపై కేసులతో సరి.. చర్యలేవి..

## శేరిలింగంపల్లిలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖల దొంగాట

### అంజయ్యనగర్ లో యదేచ్ఛగా భారీ బహుళ అంతస్థుల నిర్మాణం





కేసు నమోదయ్యే నాటికి ప్రారంభ దశలో భవంతులు

**కేసు పెట్టి మిన్నకుండిన రెవెన్యూ విభాగం**


**పర్మిషన్ రద్దు డ్రామాతో చేతులు దులుపుకున్న జీహెచ్ఎంసీ యంత్రాంగం**

**పార్కు స్థలం కబ్జా...**

హైటెక్ మండలం శేరిలింగంపల్లిలోని సర్వే నెంబరు 134,136లలో గల గచ్చిబౌలి అంజయ్యనగర్ లేఅవుట్ లో 1.20 ఎకరాల పార్కు స్థలం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో సెక్రెటేరియేట్ ఉద్యోగుల ఇళ్ల కోసం మాజీ ముఖ్యమంత్రి పేరుమీద రూపొందించిన ఈ లేఅవుట్ లో ఉన్న పార్కు స్థలం నకిలీ పట్టాల ఆధారంగా కబ్జాకు గురైంది. రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 58,59లు ఈ కబ్జాకు ఊతంగా మారాయి. నకిలీ పట్టాలను సృష్టించిన కబ్జాదారులు కోట్ల రూపాయల విలువైన పార్కు స్థలాన్ని కబ్జా చేసి విక్రయించారు. జీఓ 58 పట్టాల క్రయ, విక్రయాలు నిషేదం, కానీ యదేచ్ఛగా లావాదేవీలు జరిగిపోగా, కొనుగోలు చేసిన వ్యక్తి నకిలీ పట్టాల ఆధారంగా జీహెచ్ఎంసీ నుంచి భవన నిర్మాణ అనుమతులు పొందాడు. కాగా పార్కు స్థలం కబ్జా విషయం తెలుసుకున్న జనంకోసం స్వచ్ఛంద సంస్థ పిర్యాదు చేసింది. అధికారులు స్పందించకపోవడంతో అసలు పట్టాల గుట్టుపై కూపీ లాగగా, తీగ లాగితే డొంక కదిలింది.

తరువాయి 2లో

*ఈ-కబురు, శేరిలింగంపల్లి : "అదో ఏపీహెచ్ బీ లే ఔట్ లోని పార్కు స్థలం.. పార్కు స్థలానికి నకిలీ పట్టాలను సృష్టించిన అక్రమార్కులు జీహెచ్ఎంసీ నుంచి నిర్మాణ అనుమతులు తీసుకొని భవన నిర్మాణం చేపట్టారు. దాదాపు 100 కోట్ల రూపాయల విలువైన ఈ భూమి ఆక్రమణపై ఓ స్వచ్ఛంద సంస్థ పోరాటంతో మేల్కొన్న రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు సదరు పట్టాలు నకిలీవని తేల్చారు.. తేల్చడమే కాదు, నకిలీ పట్టాలతో తమను తప్పుదోవ పట్టించారంటూ విడదల వారిగా జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో కబ్జాదారుల మీద పిర్యాదు చేశారు.. నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని జీహెచ్ఎంసీ తమ హెడ్ ఆఫీస్ కు సిఫారసు చేసింది. ఇక్కడి వరకు స్టోరీ గమనించిన వారికి సదరు భవన నిర్మాణం కూల్చివేసి ఉంటారనో... లేదా నిర్మాణం చేపట్టకుండా అడ్డుకొని ఉంటారనో ఆశిస్తారు. కానీ మన పేరుగొప్ప ప్రభుత్వ శాఖల దొంగాట మరోరకంగా ఉంది. ఆక్రమార్కుల మీద కేసు సమోదయ్యే నాటికి కేవలం ఒక అంతస్తు ఉన్న భవనం నేడు ఆరంతస్థులకు పెరిగింది. రేపో మాపో నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశం చేసేందుకు సిద్ధమైంది."*




లఖ్‌నవూపై ఆర్సీబీ విజయం.. ఒకే మ్యాచ్‌లో కోహ్లీ 3 రికార్డులు
» 6లో



నష్టాల్లో ట్రేడవుతున్న స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ@24,800
» 4లో

ఎప్పుడూ మనసు చెప్పేదే వింటాను: దీపికా పదుకొణె
» 5లో



బాలీవుడ్ సినిమాలో జాకీ చాన్?
» 5లో



# కులం పేరుతో అవకాశాలు రావు.. చదువే ముఖ్యం



**రూ.25 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం**
**బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను దూరం చేసింది**
**కులవృత్తుల పేరుతో బీఆర్ఎస్ సర్కారు మోసం చేసింది..**
**సబ్‌ప్లాన్‌ను బీఆర్ఎస్ వదిలేస్తే.. మేం ఖర్చుచేస్తున్నాం: భట్టి**
**మేం వచ్చాక దళితులకు సముచిత స్థానం కల్పిస్తున్నామన్న ముఖ్యమంత్రి**
**గురుకుల విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రతి ఒక్కరికి తొలి పాతికేళ్లు కీలకం.. కెరీర్‌పై దృష్టి సారిస్తే జీవితంలో మంచి స్థానం.. కులం పేరుతో అవకాశాలు రావు.. చదువే ముఖ్యం.........**

ఈకబురు, హైదరాబాద్: పాతికేళ్లు వచ్చే వరకు కష్టపడిన ప్రతి వ్యక్తి జీవితంలో స్థిరపడతారని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ప్రతి మనిషికి మొదటి పాతిక సంవత్సరాలు ముఖ్య కాలమని, అందులోనూ 15 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు అత్యంత కీలకమైనదని తెలిపారు. ఈ సమయంలో క్రమశిక్షణతో, నిబద్ధతతో ఉండాలని సూచించారు. రంగుల ప్రపంచానికి ఆకర్షితులు కాకుండా కెరీర్‌పై దృష్టి సారిస్తేనే జీవితంలో మంచి స్థానానికి చేరుకుంటారని విద్యార్థులకు హితబోధ చేశారు. బుధవారం బంజారాహిల్స్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ నిర్వహించిన 2024-25 ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐఐటీలు, ఎన్ఐటీలు, మెడికల్ కాలేజీల్లో సీట్లు సాధించిన గురుకుల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహూకరించారు. గురుకులాల్లో ఇంటర్మీడియట్, పదోతరగతి చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు రూ.5 లక్షల చొప్పున చెక్కులు బహూకరించారు. అనంతరం విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గురుకులాలను తయారు చేస్తున్నామని చెప్పారు

తరువాయి 2లో

# హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్!



మద్రాస్ హైకోర్టుకు జస్టిస్ వినోద్‌కుమార్ బదిలీ

**ఈ-కబురు, హైదరాబాద్: దేశంలోని నాలుగు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి సిఫార్సు చేసింది. ఈ నెల 26న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన కొలీజియం ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.**

» 2లో

# నాలుగు రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన..



**ఈ-కబురు: ఈ నెల 29, 30 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ సిక్కిం , పశ్చిమ బెంగాల్ , బిహార్ , ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మోడీ మొదటగా గురువారం సిక్కిం రాష్ట్రాన్ని సందర్శించనున్నారు.**

» 2లో

# అమెరికా కీలక నిర్ణయం.. యూఎస్ పౌరుల పోస్టులను సెన్సార్ చేసేవారికి వీసా నిషేధం

*అమెరికాకు చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అమెరికన్లు చేసే పోస్టులను సెన్సార్ చేయడానికి ప్రయత్నించే విదేశీ అధికారులపై ఆ దేశం కొత్తగా వీసా నిషేదాన్ని ప్రకటించింది.*



అమెరికా: విదేశీ అధికారులను లక్ష్యంగా చేసుకొని అగ్రరాజ్యం అమెరికా (USA) మరో కీలక నిర్ణయం తీసుకుంది. యూఎస్ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో అమెరికన్లు చేసే పోస్టులను, కామెంట్లను సెన్సార్ చేయడానికి ప్రయత్నించే విదేశీ అధికారులపై కొత్తగా వీసా నిషేధాన్ని ప్రకటించింది. అంతే కాకుండా తమ దేశానికి చెందిన సామాజిక మాధ్యమాలకు కంటెంట్‌ను తీసేయమని నోటీసులు పంపడం, ఒత్తిడికి గురిచేసిన వారిపైనా ఈ వీసా నిషేధం అమలుకానున్నట్లు అమెరికా పేర్కొంది. ఇటీవల పలు దేశాల ప్రభుత్వాల నుంచి యూఎస్ సోషల్ మీడియా కంపెనీలకు ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ''అమెరికా పౌరులు లేదా నివాసితులు తాము సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌లను, కామెంట్లను తొలగించమని ఒత్తిడికి గురిచేయడం, అరెస్టు వారెంట్లు జారీ చేయడం, యూఎస్ టెక్ కంపెనీలను సైతం ఒత్తిడికి గురిచేసే విదేశీ అధికారులను లక్ష్యంగా చేసుకొని ఈ కొత్త పాలసీ తీసుకొచ్చాం'' అని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. విదేశీ అధికారులు ఇలా అమెరికా పౌరులను, టెక్ కంపెనీలను ఒత్తిడికి గురిచేయడం అనైతికం అన్నారు.

తరువాయి 3లో

# ఉక్రెయిన్‌తో మరోసారి శాంతి చర్చలు.. రష్యా ప్రతిపాదన



**ఉక్రెయిన్‌తో మరోసారి శాంతి చర్చల కోసం రష్యా తాజాగా ప్రతిపాదనలు చేసింది. జూన్ 2న తుర్కియే రాజధాని ఇస్తాంబుల్‌లో చర్చలు జరుపుదామని రష్యా విదేశాంగ మంత్రి లావ్రోవ్ ఉక్రెయిన్‌కు పిలుపునిచ్చారు. దీనిపై కీవ్ ఇంతవరకు స్పందించలేదు.**

» 2లో



# సీఎం రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలి

**రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫెయిల్**
**దోచుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించాలి**
**ఎన్‌డీఎస్ఏ నివేదిక అశాస్త్రీయం న్న డబ్బు పంపిణీకే**
**లేఖలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

» 3లో



# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మరోసారి కేసీఆర్‌ను కలిసిన హరీశ్‌రావు

ఈకబురు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు జూన్ 5న హాజరు కావాలని నిర్ణయించుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు.. ఆ మేరకు కసరత్తు ప్రారంభించారు. బుధవారం కేసీఆర్ ఎర్రవల్లి నివాసంలో ఆయనతో మాజీ మంత్రి హరీశ్‌రావు సుదీర్ఘంగా భేటీ అయ్యారు. మరో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**జూన్ 5న విచారణ కమిషన్ ముందుకు బీఆర్ఎస్ అధినేత**

***బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని నివాసంలో ఆయన్ను కలిశారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కమిషన్ నోటీసులు, విచారణ సంబంధిత అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం***



తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి

## నాలుగు రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన..



ఈ-కబురు: ఈ నెల 29, 30 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ సిక్కిం , పశ్చిమ బెంగాల్ , బిహార్ , ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మోడీ మొదటగా గురువారం సిక్కిం రాష్ట్రాన్ని సందర్శించనున్నారు. అక్కడ ఆయన సిక్కిం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 'సిక్కిం @50 వేర్ ప్రోగ్రెస్ మీట్స్ పర్పోస్ అండ్ నేచర్ గ్రోత్' అనే కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేస్తారు. సిక్కిం ఏర్పడి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్మారక నాణెం, సావనీర్ నాణెం, తపాలా బిళ్లను రిలీజ్ చేస్తారు. అనంతరం అదే రోజు పశ్చిమ బెంగాల్ వెళ్లనున్నారు. అలీవర్థీపూర్, కూచ్ బిహార్ జిల్లాల్లో జరిగే పలు ప్రోగ్రామ్స్‌కు అటెండ్ అవుతారు. సాయంత్రం బిహార్ ను సందర్శించి పాట్నా ఎయిర్ పోర్ట్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తారు. ఈ నెల 30న బిహర్‌లోని కరకట్ లో రూ. 48,520 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని పలు కార్యక్రమాలకు హాజరవుతారు. కాన్పూర్ మెట్రో రైలు ప్రాజెక్టులోని చున్నిగంజ్ మెట్రో స్టేషన్ నుండి కాన్పూర్ సెంట్రల్ మెట్రో స్టేషన్ సెక్షన్‌ను ఆయన ప్రారంభిస్తారు. అలాగే 31వ తేదీన మోడీ మధ్యప్రదేశ్ లోనూ పర్యటించనున్నట్టు సమాచారం.

మొదటి పేజీ తరువాయి

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్!



ఈకబురు, హైదరాబాద్: దేశంలోని నాలుగు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి సిఫార్సు చేసింది. ఈ నెల 26న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన కొలీజియం ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు వెబ్ సైట్ లో పొందుపరిచింది. జస్టిస్ ఏకే సింగ్ బదిలీకి కేంద్రం ఆమోదముద్ర వేస్తే ఆయన తెలంగాణ హైకోర్టు ఏడో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు. 1965, జూలై 7న జస్టిస్ ఏకే సింగ్ జన్మించారు. బీఏ ఆనర్స్ తర్వాత ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1990లో పట్నా హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2000 వరకు అక్కడ న్యాయవాదిగా పనిచేసి.. 2001లో జార్ఖండ్ హైకోర్టుకు మారారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2014, జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2022, డిసెంబర్ నుంచి 2023, ఫిబ్రవరి వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. 2023, ఏప్రిల్ 17న ప్రధాన న్యాయమూర్తి పదోన్నతితో త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు. తెలంగాణ హైకోర్టు సీజేగా విధులు నిర్వహించిన జస్టిస్ అలోక్ అరాధే జనవరిలో బాంబే హైకోర్టుకు బదిలీ అయినసప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉంది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్‌ను కూడా కలకత్తాకు బదిలీ చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. కాగా, రాజస్తాన్ సీజేగా ఉన్న జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవను మద్రాస్ హైకోర్టుకు, జార్ఖండ్ సీజేగా ఉన్న జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావును త్రిపుర హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు సీజేగా ఉన్న జస్టిస్ కేఆర్ శ్రీరామ్‌ను రాజస్తాన్ హైకోర్టుకు బదిలీ చేశారు.

తెలంగాణ నుంచి మరో జడ్జి బదిలీ

న్యూఢిల్లీ: తెలంగాణ హైకోర్టు నుంచి మరో న్యాయమూర్తి బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టు నుంచి జస్టిస్ తడకమల్ల వినోద్ కుమార్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది.

మొదటి పేజీ తరువాయి

# నకిలీ పట్టాలపై కేసులతో సరి.. చర్యలేవి..

## శేరిలింగంపల్లిలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖల దొంగాట

### అంజయ్యనగర్ లో యదేచ్ఛగా భారీ బహుళ అంతస్థుల నిర్మాణం



పార్కు స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు

ఈకబురు, శేరిలింగంపల్లి : "అదో ఏపీహెచ్ బీ లే ఔట్ లోని పార్కు స్థలం.. పార్కు స్థలానికి నకిలీ పట్టాలను సృష్టించిన అక్రమార్కులు జీహెచ్ఎంసీ నుంచి నిర్మాణ అనుమతులు తీసుకొని భవన నిర్మాణం చేపట్టారు. దాదాపు 100 కోట్ల రూపాయల విలువైన ఈ భూమి ఆక్రమణపై ఓ స్వచ్ఛంద సంస్థ పోరాటంతో మేల్కొన్న రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు సదరు పట్టాలు నకిలీవని తేల్చారు.. తేల్చడమే కాదు, నకిలీ పట్టాలతో తమను తప్పుదోవ పట్టించారంటూ విడదల వారిగా జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో కబ్జాదారుల మీద పిర్యాదు చేశారు.. నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని జీహెచ్ఎంసీ తమ హెడ్ ఆఫీస్ కు సిఫారసు చేసింది. ఇక్కడి వరకు స్టోరీ గమణించిన వారికి సదరు భవన నిర్మాణం కూల్చివేసి ఉంటారనో... లేదా నిర్మాణం చేపట్టకుండా అడ్డుకొని ఉంటారనో ఆశిస్తారు. కానీ మన పేరుగొప్ప ప్రభుత్వ శాఖల దొంగాట మరోరకంగా ఉంది. ఆక్రమార్కుల మీద కేసు సమోదయ్యే నాటికి కేవలం ఒక అంతస్తు ఉన్న భవనం నేడు ఆరంతస్థులకు పెరిగింది. రేపో మాపో నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశం చేసేందుకు సిద్ధమైంది."

**పార్కు స్థలం కబ్జా...**

హైటెక్ మండలం శేరిలింగంపల్లిలోని సర్వే నెంబరు 134,136లలో గల గచ్చిబౌలి అంజయ్యనగర్ లేఅవుట్ లో 1.20 ఎకరాల పార్కు స్థలం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో సెక్రెటేరియేట్ ఉద్యోగుల ఇళ్ల కోసం మాజీ ముఖ్యమంత్రి పేరుమీద రూపొందించిన ఈ లేఅవుట్ లో ఉన్న పార్కు స్థలం నకిలీ పట్టాల ఆధారంగా కబ్జాకు గురైంది. రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓ 58,59లు ఈ కబ్జాకు ఉతంగా మారాయి. నకిలీ పట్టాలను సృష్టించిన కబ్జాదారులు కోట్ల రూపాయల విలువైన పార్కు స్థలాన్ని కబ్జా చేసి విక్రయించారు. జీఓ 58 పట్టాల క్రయ, విక్రయాలు నిషేదం, కానీ యదేచ్ఛగా లావాదేవీలు జరిగిపోగా, కొనుగోలు చేసిన వ్యక్తి నకిలీ పట్టాల ఆధారంగా జీహెచ్ఎంసీ నుంచి భవన నిర్మాణ అనుమతులు పొందాడు. కాగా పార్కు స్థలం కబ్జా విషయం తెలుసుకున్న జనంకోసం స్వచ్ఛంద సంస్థ పిర్యాదు చేసింది. అధికారులు స్పందించకపోవడంతో అసలు పట్టాల గుట్టుపై కూలీ లాగగా, తీగ లాగితే డొంక కదిలింది. కబ్జాదారులు చూపిస్తున్న పట్టాలు నకిలీవని, నకిలీ పట్టాల ఆధారంగానే జీహెచ్ఎంసీ కళ్లు మూసుకొని అనుమతులు జారీ చేసిందని తేలింది. దీంతో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు జనవరి 27వ తేదీన రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. అప్పటికే సదరు స్థలంలో రెండంతస్థుల నిర్మాణం జరుగడంతో నిర్మాణ అనుమతిని రద్దు చేయాలని ప్రధాన కార్యాలయానికి సిఫారసు చేశారు. మొత్తం తతంగం గమనించిన శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు తమ బాధ్యతగా మరోసారి రాయదుర్గం పోలీసులకు నకిలీ పట్టాలపై పిర్యాదు చేయడంతో పోలీసులు సైతం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**ఆగని నిర్మాణం... రేపో, మాపో ప్రారంభం...**

కాగా దాదాపు 100 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్థిని కాపాడడంలో ప్రభుత్వ శాఖల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఇక్కడ అర్థం చేసుకోవచ్చు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ, జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులు పోలీసులకు పిర్యాదు చేసి చేతులు దులుపుకున్నారు. పోలీసులు సైతం కేసు నమోదు చేసి మిన్నకుండిపోయారు. దీంతో కబ్జాదారుల మీద కేసు నమోదయ్యే నాటికి రెండంతస్థులు ఉన్న ఆక్రమ నిర్మాణం నేడు ఆరంతస్థులకు పెరిగింది. అక్రమ పట్టాలని.. ప్రభుత్వ స్థలమాని తెలిసినా రెవెన్యూ అధికారులు నిర్మాణాన్ని అడ్డుకోలేదు. నిర్మాణ అనుమతి రద్దు చేయాలని హెడ్ ఆఫీస కు నివేదించి చేతులు దులుపుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం తాము ఇచ్చిన అనుమతి కంటే ఎక్కువగా ఆరంతస్థుల నిర్మాణం చేపట్టినా స్పందించలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు సైతం అటువైపు కన్నెత్తి చూడలేదు. దీంతో అక్రమార్కులు అడ్డు, అదుపు లేకుండా నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణం తుది దశలో ఉంది. ప్రభుత్వ స్థలమని తేలినా, కేసులు నమోదైనా అడ్డుకోవడంలో విఫలమైన మూడు ప్రభుత్వ శాఖలు ప్రజా సేవలో ఎంతమేర పనిచేస్తున్నాయో ఈ సంఘటన కళ్లకు కడుతుండగా, ఇప్పటికైనా అధికారులు ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకొని, ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



పార్కు స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు

మొదటి పేజీ తరువాయి

## కులం పేరుతో అవకాశాలు రావు.. చదువే ముఖ్యం



ఈకబురు, హైదరాబాద్: పాతికేళ్లు వచ్చే వరకు కష్టపడిన ప్రతి వ్యక్తి జీవితంలో స్థిరపడతారని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ప్రతి మనిషికి మొదటి పాతిక సంవత్సరాలు ముఖ్య కాలమని, అందులోనూ 15 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు అత్యంత కీలకమైనదని తెలిపారు. ఈ సమయంలో క్రమశిక్షణతో, నిబద్ధతతో ఉండాలని సూచించారు. రంగుల ప్రపంచానికి ఆకర్షితులు కాకుండా కెరీర్‌పై దృష్టి సారిస్తేనే జీవితంలో మంచి స్థానానికి చేరుకుంటారని విద్యార్థులకు హితబోధ చేశారు. బుధవారం బంజారాహిల్స్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ నిర్వహించిన 2024-25 ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐఐటీలు, ఎన్ఐటీలు, మెడికల్ కాలేజీల్లో సీట్లు సాధించిన గురుకుల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహూకరించారు. గురుకులాల్లో ఇంటర్మీడియట్, పదోతరగతి చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు రూ.5 లక్షల చొప్పున చెక్కులు బహూకరించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గురుకులాలను తయారు చేస్తున్నామని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తామని వెల్లడించారు. యంగ్ ఇండియా తన బ్రాండ్ అని, గురుకుల విద్యార్థులే తన బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొన్నారు.

**కులవృత్తుల పేరుతో బీఆర్ఎస్ మోసం**

కులం పేరుతో ఎవరికీ అవకాశాలు రావని, కష్టపడి చదువుకున్న వాళ్లకు మాత్రమే అవకాశాలు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువు వల్ల వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు కులవృత్తుల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక పేదలు, బడుగుల జీవితాలు మారుతాయని అందరూ భావించారు.

కానీ పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ అన్ని వర్గాలను అణిచివేసింది. చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని తెలిసినప్పటికీ.. మెరుగైన విద్య అందించకుండా కులవృత్తులు చేసుకోవాలని.. బర్రెలు, గొర్రెలు కాయాలంటూ వాటిని పంపిణీ చేసి చేతులు దులుపుకుంది. కష్టపడి చదువుకున్న వాళ్లు ప్రభుత్వ కొలువుల కోసం ఏళ్లపాటు నిరీక్షించారు. కానీ, గత పాలకుడి ఇంట్లో ఒక్క మనిషికి ఉద్యోగం లేకపోతే ఆరు నెలల్లోనే ఎన్నికలు పెట్టి మరీ కొలువు ఇప్పించుకున్నారు' అని ధ్వజమెత్తారు.

**దళితులకు సముచిత స్థానం ఇచ్చాం**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంతటి చరిత్రాత్మక నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. 65 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు వెల్లడించారు. గ్రూప్-1 పరీక్షల ఫలితాలు ఇచ్చిన తర్వాత కొందరు ఉద్దేశపూర్వకంగా నియామకాలను ఆపారని విమర్శించారు. గ్రూప్-1 ఉద్యోగాలకు అర్హత సాధించిన వారిలో 89 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందినవారే ఉన్నారని తెలిపారు. 'వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకి గతంలో ఒక్క దళితుడు కూడా వైస్ చాన్స్‌లర్ కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓయూకు వీసీగా దళిత మేధావిని నియమించింది. అంబేద్కర్ వర్సిటీ వీసీగా, ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా, విద్యా కమిషన్ చైర్మన్‌గా, రాష్ట్ర ఎన్నికల సంఘం చైర్మన్‌గా, అసెంబ్లీ స్పీకర్‌గా దళిత బిడ్డలకు అవకాశాలు వచ్చాయి. హెచ్‌సీయూలో చదివిన మేధావి భట్టి విక్రమార్క ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పనిచేస్తూ ఆర్థిక వ్యవస్థను క్రమపద్ధతిలో నడుపుతున్నారు' అని పేర్కొన్నారు.

**వాళ్లు ఎగ్గొడితే.. మేము ఖర్చు చేస్తున్నాం: భట్టి**

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గుర్తుచేశారు. కానీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు నిధులు కేటాయించినప్పటికీ ఖర్చు చేయకుండా ఎగ్గొట్టిందని విమర్శించారు. అలా ఎగ్గొట్టిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కించి క్యారీ ఫార్వర్డ్ చేసి ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఎస్సీలకు రూ.13,223 కోట్లు, ఎస్టీలకు 1,296 కోట్లు క్యారీ ఫార్వర్డ్ చేసినట్లు వివరించారు.

మొదటి పేజీ తరువాయి

## ఉక్రెయిన్‌తో మరోసారి శాంతి చర్చలు.. రష్యా ప్రతిపాదన



మాస్కో: ఇటీవల తుర్కియే వేదికగా రష్యా, ఉక్రెయిన్ మధ్య ప్రత్యక్ష శాంతి చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే యుద్ధం ముగింపు దిశగా గణనీయమైన స్థాయిలో ఈ చర్చలు ఫలితం ఇవ్వలేదు. తాజాగా మరోసారి ప్రత్యక్ష చర్చల కోసం రష్యా ప్రతిపాదనలు చేసింది. ఈ విషయాన్ని రష్యా విదేశాంగ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సుస్థిర శాంతి కోసం ఇస్తాంబుల్‌లో జూన్ 2 మరోసారి నేరుగా చర్చలు జరపాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అయితే దీనిపై కీవ్ ఇంతవరకు స్పందించలేదు. మాస్కో, కీవ్ మధ్య శాంతి ప్రక్రియ విజయవంతం కోసం మాటల్లోనే కాకుండా నిజాయతీగా ఆసక్తి చూపేవారందరూ మరోసారి చర్చలకు మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు లావ్రోవ్ పేర్కొన్నారు. యుద్ధం ముగింపు కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరుదేశాలపై ఒత్తిడి తేవడంతో తుర్కియే వేదికగా ఈ నెల 16న ఇరుదేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. పలు అంశాలపై చర్చించారు. అయితే కాల్పుల విరమణకు సంబంధించి ఎలాంటి పురోగతి లభించలేదు. ఈ నేపథ్యంలో మే 19న ట్రంప్, పుతిన్ ఫోన్ కాల్‌లో దాదాపు రెండు గంటలకుపైనే మాట్లాడుకున్నారు. అనంతరం పుతిన్ స్పందిస్తూ భవిష్యత్తు శాంతి ఒప్పందానికి సంబంధించి ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఓవైపు శాంతి చర్చల మంతనాలు కొనసాగుతుండగానే ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద గగనతల దాడి చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై 69 క్షిపణులు, 298 డ్రోన్లు ప్రయోగించింది. ఈ ఘటనలో 12 మంది మృతి చెందారు. పలు భవనాలు నేలమట్టం అయ్యాయి. దీనిపై ట్రంప్ స్పందిస్తూ పుతిన్ పూర్తిగా పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తున్నట్లు మండిపడ్డారు. మరోవైపు ఉక్రెయిన్‌లోని నాలుగు గ్రామాలను రష్యా ఆక్రమించినట్లు అధికారులు తెలిపారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో

## మరోసారి కేసీఆర్‌ను కలిసిన హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని నివాసంలో ఆయన్ను కలిశారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కమిషన్ నోటీసులు, విచారణ సంబంధిత అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు జూన్ 5న హాజరు కావాలని నిర్ణయించుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు.. ఆ మేరకు కసరత్తు ప్రారంభించారు. బుధవారం కేసీఆర్ ఎర్రవల్లి నివాసంలో ఆయనతో మాజీ మంత్రి హరీశ్‌రావు సుదీర్ఘంగా భేటీ అయ్యారు. మరో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. జూన్ 5న కేసీఆర్, 9న హరీశ్‌రావు కమిషన్ ముందు హాజరు కానున్న నేపథ్యంలో అక్కడ వినిపించాల్సిన వాదనలు, ఇవ్వాల్సిన వివరణపై వారు చర్చించినట్లు సమాచారం. కమిషన్ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణ తీరుతెన్నులను కేసీఆర్ సమీక్షించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు అందులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు క్రోడీకరించి నివేదిక సిద్ధం చేయాలని సూచించినట్లు సమాచారం. కాగా ఇందుకు సంబంధించి కొందరు సాగునీటి రంగ నిపుణులు, సాంకేతిక నిపుణుల నుంచి కూడా వివరాలు కోరినట్లు తెలిసింది. ఎన్‌డీఎస్ఏ నివేదికలో లోపాలపైనా చర్చ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) ఇచ్చిన నివేదిక అశాస్త్రీయంగా ఉందని నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ చేసిన ప్రకటనపైనా ఈ భేటీలో లోతుగా చర్చించినట్లు తెలిసింది. ఎన్‌డీఎస్ఏ నివేదికలోని డొల్లతనాన్ని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించినట్లు సమాచారం. కమిషన్‌కు అరకొర సమాచారం ఇవ్వకుండా పూర్తి స్థాయి ఆధారాలతో వివరణ ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు సంబంధించి గోదావరి నదుల విషయంలో పాలకులు చూపిన నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాలని భావిస్తున్నట్లు తెలిసింది.

కాగా తాము అన్ని విషయాలు వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కూడా కమిషన్‌ను కోరాలని బీఆర్ఎస్ భావిస్తోంది. రాజకీయ దురుద్దేశంతో విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని మొదట్నుంచీ పేర్కొంటున్న నేపథ్యంలో.. తమ వాదన వినిపించేందుకు తగినంత సమయం ఇవ్వకపోతే అనుసరించాల్సిన వైఖరిపైనా సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. నేడో రేపో పీపీ ప్రజెంటేషన్! విచారణ కమిషన్ ఎదుట హాజరవడానికి ముందే మీడియాకు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్వాపరాలు, స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని హరీశ్‌రావును కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది. ఈ మేరకు అవసరమైన సమాచారాన్ని క్రోడీకరించే పనిలో హరీశ్ ఉన్నట్లు సమాచారం. కాగా ఒకటీ రెండు రోజుల్లోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు సంబంధించిన తేదీని బీఆర్ఎస్ ప్రకటించే అవకాశముంది.



# అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**సోఫా కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన గచ్చిబౌలి కార్పొరేటర్**

ఈకబురు, శేరిలింగంపల్లి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి సూచించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి సోఫా కాలనీలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానికులతో కలిసి సోఫా కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సిసి రోడ్డు నిర్మాణ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులతో సమావేశమై కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. భవిష్యత్తులో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. గచ్చిబౌలి డివిజన్ ఐటీ ప్రాంతంగా వెలుగొందుతున్నా నేటికీ అభివృద్ధికి నోచుకోని బస్తీలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చెందిన కాలనీలకు దీటుగా రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షుడు రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సుమన్, వేణు గోపాల్ రెడ్డి, కృష్ణ, హీరియ నాయక్, కలియ నాయక్, శ్రీనివాస్ తో పాటు స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు


సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి


స్థానికులతో సమస్యలపై చర్చిస్తున్న దృశ్యం

# పార్టీ పెట్టబోతున్నారన్న ప్రచారంపై మౌనమెందుకు? ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తున్న ఆమె మీడియా ముందుకు రావడం లేదు. ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది మాత్రం చెప్పడం లేదు. తనపై సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్స్, విమర్శలు, పోస్టులు అన్నీ గమనిస్తూనే ఉన్నారు. రక రకాల ఊహాగానాలకు తన సోషల్ మీడియాతో సైన్యంతో రిప్లయ్ లు ఇప్పిస్తూ.. పోస్టులు పెట్టిస్తున్నారనే చర్చ కూడా ఉంది. ఇదిలా ఉండగా నిన్న బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలు మీడియాలో పెను దుమారమే రేపాయి. కవిత పార్టీ పెట్టబోతున్నారని, ఆ పార్టీ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ఆవిర్భవించబోతోందంటూ కామెంట్ చేశారు. ఆమె పాదయాత్ర చేస్తారని కూడా తెలిపారు. జాగృతి వేదికగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కవిత.. ఆ సంస్థకు అనుబంధ సంఘాలను ఎస్టాబ్లిష్ చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే సింగరేణి జాగృతిని ఏర్పాటు చేయగా మరో 30 సంఘాలను ఏర్పాటు చేస్తారని, ఇందుకు గ్రౌండ్ వర్క్ నడుస్తోందనే ప్రచారం ఉంది. ఇదిలా ఉండగా ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని, అధిష్టానంతో సంప్రదింపులు జరుగుతున్నాయని ప్రచారం తాజాగా మరోమారు తెరపైకి వచ్చింది. దీనిని జాగృతి నాయకులు ఖండించారు. ఇదంతా ఫేక్ ప్రచారమంటూ ట్వీట్లు చేశారు. వీటన్నింటిపై స్పందించాల్సిన కవిత తాజాగా హాస్టళ్ల దుస్థితిపై ట్విట్టర్ వేదికగా ఓ ట్వీట్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల దుస్థితిని ఎండగట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.10 గంటలకు కవిత ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా చెల్లెలు ట్వీట్ చేసిన 20 నిమిషాలకు అంటే మధ్యాహ్నం 12.30 గంటలకు కేటీఆర్ కాళేశ్వరం రిపోర్టును ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. రేవంత్ ప్రభుత్వం కావాలని కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. బయట ఇంత ప్రచారం జరుగుతున్నా.. సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు వెలుస్తున్నా.. ఆమె బయటికి రాకపోవడం క్లారిటీ ఇవ్వకపోడం ఏమిటన్నది హాట్ టాపిక్ గా మారింది.



# శేరిలింగంపల్లిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్

**బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు : ఎమ్మెల్యే గాంధీ**

ఈకబురు, శేరిలింగంపల్లి : పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరయింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శేరిలింగంపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం 200 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపుడి గాంధీ ప్రకటించారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అడగగానే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం బడ్జెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గ చిన్నారులు ఇకపై అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతారని, ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని తెలిపారు. ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా నిలిపిన శేరిలింగంపల్లి... భవిష్యత్తులో విద్యారంగంలో సైతం దిక్సూచిగా నిలువనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ చుట్టూ ఉన్న ఐటీ పరిశ్రమలు అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా శేరిలింగంపల్లి యువతను ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీర్చిదిద్దుతాయని తెలిపారు.



# చెడు ఏదైనా జరుగుతుందంటే అది మూడో ప్రపంచ యుద్ధమే: రష్యా మాజీ అధ్యక్షుడు

**పుతిన్‌పై ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్‌వేదేవ్ వెల్లడించారు.**

మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిప్పుతో ఆడుకుంటున్నారని, తాను అధ్యక్షుడి స్థానంలో లేకుంటే రష్యాకు చాలా చెడు జరిగి ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్‌వేదేవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెడు ఏదైనా జరుగుతుందంటే అది కేవలం మూడో ప్రపంచ యుద్ధమే (WWIII) అని తాను నమ్ముతున్నట్లు దిమిత్రి పేర్కొన్నారు. ఈ విషయాన్ని ట్రంప్ అర్థం చేసుకుంటారని భావిస్తున్నట్లు తెలిపారు. పుతిన్‌పై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వెల్లడించారు. రష్యా.. ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు సంబంధించి చర్చలు జరుగుతున్నప్పటికీ మాస్కో కీవ్‌పై భారీ వైమానిక దాడులకు పాల్పడుతోంది. కేవలం మూడు రోజుల్లోనే రష్యా తమ దేశంపై 900లకు పైగా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ దాడులను చూస్తుంటే పుతిన్‌కు యుద్ధాన్ని ఆపే ఉద్దేశం ఉన్నట్లు లేదని అన్నారు. కీవ్‌పై మరిన్ని క్షిపణులు ప్రయోగించడానికి మాస్కో సన్నద్ధం అవుతున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయని వాపోయారు. ఇకనైనా దాడులకు పాల్పడకుండా రష్యాను కట్టడి చేసేందుకు అమెరికా, యూరప్‌లు ఆ దేశంపై కఠిన ఆంక్షలు విధించాలని కోరారు. ఈ విషయంపై తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. పుతిన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ''ఇక్కడ నేను లేకుంటే రష్యాకు చాలా చెడు జరిగి ఉండేది. చాలా నష్టం జరిగి ఉండేది. ఈ విషయాన్ని పుతిన్ తెలుసుకోవడం లేదు. ఆయన నిప్పుతో ఆడుకుంటున్నారు. ఇలాగే చేస్తే రష్యా తీవ్ర చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది'' అని మాస్కోను హెచ్చరించారు



# రాష్ట్రమంతా నైరుతి!



**తెలంగాణలో చురుకుగా కదులుతున్న రుతుపవనాలు**

హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు అత్యంత చురుకుగా కదులుతున్నాయి. ఈనెల 26న రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించగా... బుధవారం సాయంత్రానికి తెలంగాణ అంతటా విస్తరించినట్లు వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించిన నాలుగు నుంచి ఆరు రోజుల వ్యవధిలో రాష్ట్ర భూభాగం అంతటా విస్తరించేవి. కానీ ఈసారి కేవలం రెండున్నర రోజుల వ్యవధిలోనే విస్తరించడం గమనార్హం. ప్రస్తుతం రుతుపవనాల కదలికలు చురుకుగా ఉండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న మూడు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు... కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదు కావొచ్చని వాతావరణ శాఖ సూచించింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించిన వాతావరణ శాఖ... ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

**జూన్ నెలలో విస్తారంగా వర్షా లు...**

కాగా, జూన్ నెలలో రుతుపవనాల గమనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. దీంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనాలు విడుదల చేసింది. నైరుతి సీజన్‌లో జూన్ నెలలో రాష్ట్రంలో కురవాల్సిన సాధారణ వర్షపాతం 12.94 సెంటీమీటర్లు. ఐఎండీ అంచనాల ప్రకారం జూన్ నెలలో సాధారణం కంటే అధికంగా వర్షాలు కురుస్తాయని.. సగటున 111 శాతం వర్షపాతం నమోదు కావొచ్చని వివరించింది. గతేడాది జూన్ నెలలో 15.9 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణంకంటే 23 శాతం అధికంగా వర్షపాతం నమోదు కాగా... ఈసారి అంతకుమించి వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా నారాయణపేట జిల్లా ఉట్కూర్‌లో 4.88 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అదేవిధంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్‌లో 3.0 సెంటీమీటర్లు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 2.75 సెంటీమీటర్లు, నల్లగొండ జిల్లా గుండ్లపల్లెలో 2.28 సెంటీమీటర్లు, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 2 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

# అమెరికా కీలక నిర్ణయం.. యూఎస్ పౌరుల పోస్టులను సెన్సార్ చేసేవారికి వీసా నిషేధం



అమెరికా: విదేశీ అధికారులను లక్ష్యంగా చేసుకొని అగ్రరాజ్యం అమెరికా (USA) మరో కీలక నిర్ణయం తీసుకుంది. యూఎస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అమెరికన్లు చేసే పోస్టులను, కామెంట్లను సెన్సార్ చేయడానికి ప్రయత్నించే విదేశీ అధికారులపై కొత్తగా వీసా నిషేధాన్ని ప్రకటించింది. అంతేకాకుండా తమ దేశానికి చెందిన సామాజిక మాధ్యమాలకు కంటెంట్‌ను తీసేయమని నోటీసులు పంపడం, ఒత్తిడికి గురిచేసిన వారిపైనా ఈ వీసా నిషేధం అమలుకానున్నట్లు అమెరికా పేర్కొంది. ఇటీవల పలు దేశాల ప్రభుత్వాల నుంచి యూఎస్ సోషల్ మీడియా కంపెనీలకు ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ''అమెరికా పౌరులు లేదా నివాసితులు తాము సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌లను, కామెంట్లను తొలగించమని ఒత్తిడికి గురిచేయడం, అరెస్టు వారెంట్లు జారీ చేయడం, యూఎస్ టెక్ కంపెనీలను సైతం ఒత్తిడికి గురిచేసే విదేశీ అధికారులను లక్ష్యంగా చేసుకొని ఈ కొత్త పాలసీ తీసుకొచ్చాం'' అని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. విదేశీ అధికారులు ఇలా అమెరికా పౌరులను, టెక్ కంపెనీలను ఒత్తిడికి గురిచేయడం అనైతికం అన్నారు. అంతేకాకుండా గ్లోబల్ కంటెంట్ మోడరేషన్ విధానాలు అవలంభించడం లేదా వారి అధికార పరిధి దాటి సెన్సార్‌షిప్ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఇతరదేశాల అధికారులు యూఎస్ టెక్ కంపెనీలను డిమాండ్ చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు.

అయితే ఏ దేశం పేరును గానీ, అధికారులను గానీ ఆయన నేరుగా ప్రస్తావించలేదు. కొంతమంది విదేశీ అధికారులు ఇటీవల ఎలాంటి చట్టపరమైన అనుమతి లేనప్పటికీ అమెరికా టెక్ కంపెనీలపై సెన్సార్‌షిప్ చర్యలకు పాల్పడ్డట్లు ఆయన తెలిపారు. ఇటీవల పలుదేశాల ప్రభుత్వాలు అమెరికా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తమకు వ్యతిరేకంగా ఉన్న పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాయి. కొన్నిదేశాలు జరిమానాలు సైతం విధించాయి. ఈనేపథ్యంలో కొత్త పాలసీని అమెరికా ప్రకటించింది.

అమెరికా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకారం.. యూఎస్ పౌరుడు ఎవరైనా అమెరికా గడ్డ మీది నుంచి తమ దేశానికి చెందిన సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ఇతర దేశాల ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఎలాంటి హక్కు లేదు. ప్రపంచంలోని ప్రధాన సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా అమెరికన్లకు చెందినవే ఉన్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ (మార్క్ జూకర్‌బర్గ్), యూట్యూబ్ (గూగుల్), ఎక్స్(ట్విటర్) (ఎలాన్ మస్క్), ట్రూత్ (డొనాల్డ్ ట్రంప్), బ్లూస్కై (జాక్ డోర్సే) వంటి ప్రధాన సోషల్ మీడియా యజమానులు అమెరికాకు చెందినవారే.

# కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!



దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. మంగళవారం రాత్రి నాటికి దేశంలో 1010 క్రియాశీల కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్‌కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది. ఇతర దేశాలతో పోలిస్తే.. మన దగ్గర వైరస్ వ్యాప్తి తక్కువగానే ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండాలని వైద్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో కొవిడ్ కేసులు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. గతంలో ఇన్ఫెక్షన్లు సోకడం, టీకాలు వేసుకోవడం ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తి క్షీణించడం కూడా ఒక కారణమని పేర్కొంటున్నారు. ఇమ్యూనిటీ క్షీణించడం ద్వారా వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులు తిరిగి వైరస్ బారిన పడే అవకాశం ఉండొచ్చని విశ్లేషిస్తున్నారు. అయితే, జేఎన్.1 ఉపరకమైన ఎన్‌బీ 1.8.1 వంటి కొత్త వేరియంట్లు బాధితులపై తీవ్రమైన ప్రభావం చూపినట్లు మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి రుజువుల్లేవు. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం చేయాలిఇతర శ్వాసకోశ వ్యాధుల్లాగే కరోనా కూడా చల్లని, అధిక తేమతో కూడిన పరిస్థితుల్లో వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగినదే. దేశంలోని అనేక నగరాల్లో సీజనల్ ఫ్లూ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్న వాతావరణం కూడా కరోనా వ్యాప్తికి అనుకూలంగా ఉన్నట్లు కనబడుతోంది. మరీ ముఖ్యంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల గాలిలో తేమ శాతం అధికంగా ఉండటం కూడా ఈ వైరస్ మళ్లీ వ్యాప్తి చెందడానికి కారణం కావొచ్చనే విశ్లేషణలూ వినబడుతున్నాయి. దీనికితోడు ప్రస్తుత పరిస్థితుల్లో కొవిడ్ టెస్టింగ్, జన్యుపరమైన నిఘా తగ్గడం వంటివీ మరో కీలకాంశమని పలు కథనాలు పేర్కొంటున్నాయి. కొవిడ్19ను ఎండమిక్‌గా గుర్తించినప్పటి నుంచి సాధారణ పరీక్షలు, జన్యుశ్రేణిపై విశ్లేషణలు, పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో ఈ వైరస్ మళ్లీ వ్యాపించడానికి కారణమని పలువురు విశ్లేషిస్తున్నారు. సింగపూర్, ఇతర ఆగ్నేయాసియా దేశాల్లో ఇటవల కేసులు పెరుగుతున్నాయి. మే మాసం తొలి రోజుల్లో సింగపూర్‌లో దాదాపు 30శాతం మేర ఇన్ఫెక్షన్లు పెరిగాయి. అయితే, భారత్‌లో మాత్రం కొవిడ్ వ్యాప్తి ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి పరిమితమైనట్లు కనబడుతోంది. దేశంలో ప్రస్తుతం ఉన్న క్రియాశీల కేసుల్లో ఒక్క కేరళలోనే దాదాపు 43శాతం ఉండగా.. మహారాష్ట్ర 21శాతంతో రెండో స్థానంలో, ఢిల్లీ, గుజరాత్ , తమిళనాడు వరుసగా 10, 8, 7శాతాలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే, ప్రపంచంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతుండటంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అప్రమత్తమైంది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్‌లలో ఏదీ ఆందోళనకరమని నిర్ధారణ కాలేదు.

**జాగ్రత్తలు తీసుకోండి..**

దేశంలో తాజా పరిణామాల నేపథ్యంలో కొవిడ్ వ్యాప్తిపై ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఈ వైరస్‌ను నియంత్రించేందుకు వైరస్ లక్షణాలు ఉన్నవారికి టెస్టులు పెంచాలని సూచించింది. అలాగే, 60 ఏళ్లు పైబడిన వారు, ఇప్పటికే పలు అనారోగ్యాలతో బాధపడుతున్న వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య రంగ నిపుణులు సూచిస్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, కొవిడ్ లక్షణాలు ఏవైనా కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లడం వంటి నిబంధనలు పాటించాలని కోరుతున్నారు.

కేరళలో ఆందోళనకర పరిస్థితి లేదు.. మంత్రి వీణాజార్జ్ కేరళలో పరిస్థితిని సునిశితంగా గమనిస్తున్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు. ప్రపంచ దేశాల్లో కొవిడ్ కేసులు పెరుగుతుండటంతో.. సత్వరమే స్పందించి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎప్పటికప్పుడు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అన్ని జిల్లాల్లో కొవిడ్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించామన్నారు. కేరళలో ఎలాంటి ఆందోళనకర పరిస్థితి లేదన్న ఆమె.. ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మంగళవారం నాటికి రాష్ట్రంలో 519 యాక్టివ్ కేసులు ఉన్నాయని.. తీవ్ర తక్కువగానే ఉందని తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు కొంత మేరకు ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు కేరళలో మూడు మరణాలు సంభవించాయని మంత్రి పేర్కొన్నారు

# సీఎం రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలి



ఈకబురు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) చేసిన వాదనలు తప్పులతడక అని తేలిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు తరహాలో మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించాలన్నారు. నాణ్యత లేనిది కాళేశ్వరం ప్రాజెక్టులో కాదని, కాంగ్రెస్, బీజేపీలే చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కనీస నాణ్యత పరీక్షలు చేయకుండా, శాస్త్రీయడేటాను సేకరించకుండా ఎన్‌డీఎస్‌ఏ రూపొందించిన నివేదికను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ తిరస్కరించడమే దీనికి సాక్ష్యమని పేర్కొన్నారు. లండన్ పర్యటనలో ఉన్న కేటీఆర్ ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్‌ను బదనాం చేసేందుకు, పార్టీని దెబ్బతీసేందుకు ఎన్‌డీఎస్‌ఏ ఈ నివేదిక ఇచ్చిందని మండిపడ్డారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక బూటకం

ఎల్అండ్‌టీ తాజా ప్రకటనతో మేడిగడ్డ బరాజ్‌పై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదిక బూటకమని బయటపడిందని కేటీఆర్ అన్నారు. ఊహాజనితమైన నివేదికను క్రూర రాజకీయ ఎజెండాతో కాంగ్రెస్, బీజేపీ కేంద్ర కార్యాలయాల్లో తయారు చేశారని మండిపడ్డారు. పనికిరాని ఆ నివేదిక తమకు ప్రామాణికమని సీఎం రేవంత్ చెప్పడం ప్రభుత్వ అసమర్థ, దివాలాకోరు విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంట ఎండి, 500మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండా ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికను ఎల్అండ్‌టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు.

ఏ మూలకు వెళ్లినా కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తెలంగాణలో ఏ మూలకు వెళ్లినా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు. లండన్ పర్యటనలో ఉన్న ఆయన బీఆర్ఎస్‌కు చెందిన ఎన్ఆర్ఐ నేతలతో సమావేశమయ్యారు. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) లోనూ పార్టీ రజతోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు.

అలాగే అమెరికాలోని డాలస్ నగరంలో జూన్ 1వ తేదీన సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇదే క్రమంలో త్వరలో యూకేలోను సంబరాలు నిర్వహిస్తామని, ఈ సంబరాలకు స్వయంగా తాను హాజరు కావడంతో పాటు పార్టీ సీనియర్ నేతలు, తెలంగాణ కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వస్తారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న దోపిడీ, అరాచకాలు, ప్రజలపై వేధింపులను బాగా ఎండగడుతున్నారని యూకే ఎన్ఆర్ఐ నేతలను కేటీఆర్ ప్రశంసించారు. ఇంగ్లండ్‌లో ఉన్న సోషల్ మీడియా వారియర్స్‌పై కూడా అక్రమ కేసులు పెట్టినా ఎక్కడా తగ్గకుండా రేవంత్ ప్రభుత్వ దాష్టీకాలను ప్రశ్నిస్తున్నారన్నారు. అలాగే తెలంగాణ ప్రగతికి బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. అనిల్ కూర్మాచలంకు పరామర్శ గుండెకు సంబంధించిన అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకుని లండన్‌లో కోలుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు, ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలంను కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యస్థితిపై వాకబు చేశారు.



## నష్టాల్లో ట్రేడవుతున్న స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ@24,800

అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి.

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలే దీనికి కారణంగా నిలిచాయి. దీంతో ఫ్లాట్‌గా ప్రారంభమై లాభాల్లో ట్రేడయిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం 9:26 గంటల సమయంలో సెన్సెక్స్ 164 పాయింట్ల నష్టంతో 81,386 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 16 పాయింట్ల నష్టంతో 24,809 వద్ద ఉన్నాయి.

సెన్సెక్స్ 30 సూచీలో.. ఐటీసీ, టైటాన్, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎటర్నల్, మారుతీ సుజుకీ, ఎల్అండ్‌టీ, ఎంఅండ్ఎం, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రా టెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, ఎన్టీపీసీ, బజాజ్‌ఫైనాన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.49 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,293 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.

అమెరికా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. నాస్‌డాక్ 22.47 శాతం, ఎస్ అండ్ పీ 500.. 2.05 శాతం, డోజోన్స్ 1.78 శాతం పెరిగాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియన్ ఏఎస్ఎక్స్, జపాన్ నిక్కీ ఫ్లాట్‌గా ఉండగా.. హాంగ్‌సెంగ్, షాంఘై నష్టాల్లో కదలాడుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.348 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.10,105 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.



# టెక్ కంపెనీల్లో 50% తగ్గిన ఫ్రెషర్ల నియామకాలు

**టెక్ కంపెనీల్లో ఫ్రెషర్ల నియామకాలు 50 శాతం పడిపోయినట్లు సిగ్నల్‌ఫైర్ నివేదికలో వెల్లడించింది.**

కృత్రిమ మేధ సాంకేతికత ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. దీని రాకతో ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. మరీ ముఖ్యంగా టెక్ కంపెనీల్లో ఏఐ సాంకేతికత వినియోగం విస్తృతంగా పెరగడంతో ఫ్రెషర్ నియామకాలు తగ్గాయి. గత కొన్ని సంవత్సరాల్లో టాప్ టెక్ కంపెనీల్లో ఈ ట్రెండ్ కనిపిస్తోందని తాజాగా ఓ నివేదికలో వెల్లడైంది.

వెంచర్ క్యాపిటల్ సంస్థ సిగ్నల్‌ఫైర్ డేటా ప్రకారం.. టాప్ టెక్ కంపెనీల్లో ఎంట్రీలెవల్ నియామకాలు 15 శాతం ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి పడిపోయింది. గతంతో పోలిస్తే ఏకంగా 50 శాతం క్షీణించింది. ఇది తాత్కాలికం కాదని.. టెక్ కంపెనీలు పనితీరును ఏఐ ఎలా మారుస్తుందో తెలియజెప్పేందుకు స్పష్టమైన సంకేతమని నిపుణులు భావిస్తున్నారు. కృత్రిమ మేధ సామర్థ్యం పెరగడంతో, ఫ్రెషర్లకు జూనియర్ స్థాయి ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఏఐ కారణంగా ఇప్పటికే పలు సంస్థలు సిబ్బందిని తొలగిస్తున్నాయి. తాజాగా ఐబీఎం ఎనిమిది వేల మందిని తొలగించింది. ముఖ్యంగా హెచ్ఆర్ విభాగంలో ఈ కోతలు జరిగినట్లు తెలుస్తోంది. ఆ విభాగం పనుల్ని నిర్వహించేందుకు కంపెనీలు ఏఐని ఉపయోగించడమే ఇందుక్కారణమని పలు నివేదికలు తెలుపుతున్నాయి. కొత్త టెక్ ఉద్యోగాల్లో ఈ స్కిల్స్ ఉన్న వారికే కంపెనీల ప్రాధాన్యత ఇస్తున్నాయని ది వాల్ స్ట్రీట్ జర్నల్ సర్వే తెలిపింది. దాదాపు 87 శాతం మంది రిక్రూటర్లు కృత్రిమ మేధలో అనుభవం ఉన్న అభ్యర్థుల కోసం ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. ప్రతి నాలుగు ఉద్యోగాల్లో ఒకటి ఈ నైపుణ్యంపై ఆధారపడుతోందని పేర్కొంది.

**టెక్ దిగ్గజాలూ అదే బాట..**

ఎంట్రీలెవల్ ఉగ్యోగాల కోసం మాత్రమే కాదు.. మిడ్ లెవల్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ స్థాయిలో ఏఐ విధులు నిర్వహిస్తోందని పలు టెక్ దిగ్గజాలు అభిప్రాయపడ్డారు. రానున్న 1218 నెలల్లో తమ కంపెనీకి చెందిన లామా ప్రాజెక్ట్‌కు సంబంధించి చాలావరకు కోడింగ్‌ను ఇదే పూర్తిచేస్తుందని మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ తన సాఫ్ట్‌వేర్ కోడ్‌ను రూపొందించడానికి కృత్రిమ మేధ పై ఎక్కువగా ఆధారపడుతోందని కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ ఇప్పటికే వెల్లడించారు. ఇటీవలె మెటా లామా ఏఐ డెవలపర్ కార్యక్రమంలో పాల్గొన్న మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల తమ కంపెనీకి సంబంధించి 20 నుంచి 30 శాతం కోడ్‌ను కృత్రిమ మేధతోనే సృష్టిస్తున్నట్లు పేర్కొన్న విషయం తెలిసిందే.




# ఓలాకు మరో ఎదురుదెబ్బ..

**మార్కెట్ వాటాలో మూడో స్థానానికి ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మార్కెట్ వాటాలో మూడో స్థానానికి పడిపోయింది.**

దేశీయ విద్యుత్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో ఒకప్పుడు టాప్‌లో ఉన్న ఓలా ఎలక్ట్రిక్ క్రమంగా తన స్థానాన్ని కోల్పోతూ వస్తోంది. ప్రత్యర్థి కంపెనీలైన టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో విక్రయాలు జోరందుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. మేలో మూడో స్థానానికి పడిపోయింది. దీంతో ఇప్పటికే నియంత్రణ సంస్థల నుంచి సమస్యలు ఎదుర్కొంటున్న ఈ సంస్థకు మరో ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

ప్రభుత్వ వాహన్ పోర్టల్ డేటా ప్రకారం.. మే 1 26 మధ్య 15,221 ఓలా ఎలక్ట్రిక్ వాహన రిజిస్ట్రేషన్లు జరిగాయి. గతేడాది మేలో నమోదైన 37,388 యూనిట్లతో పోలిస్తే సుమారు 60 శాతం తక్కువ. ఈ ఏడాది ఏప్రిల్‌లో 22.1 శాతంగా ఉన్న మార్కెట్ వాటా మే నాటికి 20 శాతానికి పడిపోయింది. గతేడాది ఇదే సీజన్‌లో ఈవీ ద్విచక్ర వాహన విభాగంలో 50 శాతం వాటాతో అగ్రగామిగా నిలిచింది. 2025 మే నాటికి టీవీఎస్ మోటార్ 25 శాతంతో తొలి స్థానంలో నిలవగా.. బజాజ్ ఆటో 22.6 శాతంతో రెండో స్థానంలో ఉంది. ఇక ఏథర్ ఎనర్జీ వాటా 13.1 శాతంతో నాలుగో స్థానానికి పరిమితమైంది. నేటి మధ్యాహ్నం 12:17 గంటల సమయంలో కంపెనీ షేర్లు 0.95 శాతం లాభంతో రూ.53 వద్ద ట్రేడవుతున్నాయి.

ఈ ఏడాది ఫిబ్రవరికి గాను వాహన్ పోర్టల్‌లో ఓలా ఎలక్ట్రిక్ రిజిస్ట్రేషన్ల సంఖ్య 8,652గా ఉంది. కంపెనీ మాత్రం 25వేల యూనిట్లు విక్రయించినట్లు ప్రకటించింది. మార్చి 20 నాటికి పోర్టల్‌లో ఈ సంఖ్య 11,781గా నమోదైంది. దీంతో ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఈ వాహన విక్రయ సంస్థ డేటాపై విచారణ చేపట్టింది. ఇప్పటికే వాహన నాణ్యత, సర్వీసుల్లో లోపాలపై సీసీపీఏ దర్యాప్తును ఎదుర్కొంటోంది. ఓలా ఎలక్ట్రిక్ యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఓలా సెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ 2023 మేలో గిగాఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రారంభించినప్పటికీ.. దాని పురోగతిపై అనిశ్చితి నెలకొంది. ఇలా అనేక సమస్యలు చుట్టుముట్టడంతో ఓలా టూ వీలర్ మార్కెట్‌లో తన వాటాను క్రమంగా కోల్పోతోంది.

# 2024–25లో 50 బి.డా. ఎఫ్‌డీఐ




**గత ఆర్థిక సంవత్సరం (2024-25) మన దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) 13% పెరిగి 50 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4.25 లక్షల కోట్ల)కు చేరాయి.**

**2023-24 కంటే 13% వృద్ధి**

**దిల్లీ:** గత ఆర్థిక సంవత్సరం (2024-25) మన దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) 13% పెరిగి 50 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4.25 లక్షల కోట్ల)కు చేరాయి. 2023-24లో ఇవి 44.42 బిలియన్ డాలర్లు (సుమారు రూ.3.78 లక్షల కోట్లు)గా ఉన్నాయి. జనవరి మార్చి త్రైమాసికంలో మనదేశంలోకి 9.34 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ వచ్చింది. 2024 ఇదే సమయంలోని 12.38 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఈమొత్తం 24.5% తక్కువ. అక్టోబరు డిసెంబరు త్రైమాసికంలోనూ ఎఫ్‌డీఐ 5.6% తగ్గి 10.9 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం(డీపీఐఐటీ) సమాచారం ప్రకారం.. ఏడాది కిందట ఆయా త్రైమాసికాలతో పోలిస్తే జులైసెప్టెంబరులో 43% వృద్ధితో 13.6 బి. డాలర్లకు, ఏప్రిల్‌జూన్‌లో 47.8% వృద్ధితో 16.17 బి. డాలర్ల విదేశీ పెట్టుబడులు మనదేశంలోకి వచ్చాయి.

202425లో మొత్తం ఎఫ్‌డీఐ (ఈక్విటీలు, రీఇన్వెస్టెడ్ ఎర్నింగ్స్, ఇతర మూలధనాలు కలిపి) 81.04 బి. డాలర్లుగా నమోదయ్యాయి. 202324 నాటి 71.3 బి. డాలర్లతో చూస్తే ఇవి 14% ఎక్కువ.

తెలంగాణకు 7వ స్థానం: 2024-25లో మహారాష్ట్ర (19.6 బి. డాలర్లు), కర్ణాటక (6.62 బి.డాలర్లు), దిల్లీ (6 బి.డాలర్లు), గుజరాత్ (5.7 బి. డాలర్లు), తమిళనాడు (3.68 బి. డాలర్లు), హరియాణా (3.14 బి.డాలర్లు), తెలంగాణ (2.99 బి.డాలర్లు) రాష్ట్రాలకు అత్యధిక నిధులు వచ్చాయి.

# అప్పట్లోనే గూగుల్‌లో భారతీయ అమెరికన్ టాలెంట్‌కు 100 మిలియన్ డాలర్లు..!

**దశాబ్దం కిందట భారతీయ-అమెరికన్ నీల్ మోహన్ ట్విటర్‌లో చేరకుండా ఉండేందుకు గూగుల్ 100 మిలియన్ డాలర్లు ఇచ్చినట్లు తెలుస్తోంది.**

దిగ్గజ సంస్థల్లో భారతీయఅమెరికన్ల హవా కొనసాగుతోంది. మైక్రోసాఫ్ట్ , గూగుల్ వంటి వాటిని ముందుండి నడిపిస్తున్న సంగతి తెలిసిందే. ఆ కోవకే చెందిన యూట్యూబ్ సీఈఓ నీల్‌మోహన్‌కు సంబంధించిన ఆసక్తికర విషయం వైరల్‌గా మారింది.

జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పాడ్‌కాస్ట్‌లో ఎంతోమంది ప్రముఖులు పాల్గొంటున్నారు. తాజాగా నీల్‌మోహన్ కూడా దానిలో మెరిశారు. ఆయనకు 2011 నాటి ప్రశ్న ఎదురైంది. ఆ సమయంలో గూగుల్ అడ్వర్టైజింగ్, యూట్యూబ్ ప్రొడక్ట్ స్ట్రాటెజీలో ఆయన కీలకంగా ఉన్నారు. "మీరు వేరే సంస్థకు వెళ్లకుండా ఉండేందుకు గూగుల్ 100 మిలియన్ల ఆఫర్ చేసిందని చదివినట్లు నాకు గుర్తు. 15 ఏళ్ల క్రితం చాలా పెద్దమొత్తం కదా..?" అని కామత్ అడిగారు. ఆ ప్రస్తావనను నీల్‌మోహన్ తో సిపుచ్చలేదు.

2023 నుంచి యూట్యూబ్‌కు నీల్ మోహన్ సీఈఓగా కొనసాగుతున్నారు. ఆయన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పొందారు. అండర్సెన్ కన్సల్టింగ్ (ప్రస్తుతం యాక్సెంచర్)లో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత నెట్‌గ్రావిటీకి మారారు. ఆ స్టార్టప్‌ను డబుల్‌క్లిక్ సంస్థ సొంతం చేసుకుంది. అక్కడే అంచెలంచెలుగా ఎదుగుతూ బిజినెస్ ఆపరేషన్స్‌లో వైస్‌ప్రెసిడెంట్ స్థాయిని అందుకున్నారు. 2007లో డబుల్ క్లిక్.. గూగుల్ పరమైంది. నాటి నుంచి దాని యాడ్ బిజినెస్‌లో కీలకంగా మారారు.

గూగుల్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ స్ట్రాటెజీలో కీలక వ్యక్తిగా ఎదిగారు. ఆయన టాలెంట్‌ను గుర్తించిన గూగుల్ 2011లో ట్విటర్ (ప్రస్తుతం ఎక్స్)లోకి మారకుండా 100 మిలియన్లు ఆఫర్ చేసి, అట్టిపెట్టుకుంది. అప్పటికే ఆయన మాజీ బాస్ డేవిడ్ రోజెన్‌బ్లాట్.. ట్విటర్ బోర్డులో చేరారు. చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్‌గా నీల్‌ను తీసుకోవాలని ఆయన భావించారు. అప్పుడు రిక్రూట్‌మెంట్ డ్రైవ్ చేపట్టిన ట్విటర్ దృష్టి నీల్‌మోహన్ మీద మాత్రమే పడలేదు. ప్రస్తుత గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను కూడా తమ సంస్థలో చేర్చుకోవాలని భావించి ఆఫర్ ఇచ్చింది. 50 మిలియన్ డాలర్ల స్టాక్ గ్రాంట్ ఇచ్చి పిచాయ్‌ను గూగుల్ ఆపేసిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆయన ఏ స్థాయికి ఎదిగారో తెలిసిందే. 2015లో గూగుల్ సీఈఓ బాధ్యతలు స్వీకరించారు. 2019లో దాని మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ సీఈఓగా నియమితులయ్యారు.





# ఎప్పుడూ మనసు చెప్పేదే వింటాను: దీపికా పదుకొణె

జీవితంలో నిజాయతీగా ఉండడం ముఖ్యమన్నారు నటి దీపికా పదుకొణె. తాజాగా ఓ ఫ్యాషన్ షోలో ఆమె పాల్గొన్నారు.

ఎప్పుడూ తన మనసు చెప్పేదే వింటానన్నారు బాలీవుడ్ నటి దీపికా పదుకొణె. ఏ కార్యక్రమంలోనైనా సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచే ఆమె.. తాజాగా ఓ ఫ్యాషన్ షోలో హొయలొలికించారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే నిజాయతీ ముఖ్యం. నేను దానికే ప్రాధాన్యతనిస్తాను. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడల్లా నా మనసు చెప్పేది వింటాను. ఆ తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాను. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాను” అని దీపికా చెప్పారు.

రెండు రోజులుగా దీపికా పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఒక స్టార్ డైరెక్టర్ చేసిన కామెంట్స్ ఆమెను ఉద్దేశించే అంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నిజాయతీ గురించి దీపికా చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా ఆ వివాదాన్ని ఉద్దేశించే అనుకుంటున్నారు.

దీపికా చివరిసారిగా ‘సింగం అగైన్’ లో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు గతేడాది ‘కల్కి 2898 ఏడీ’లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

# బాలీవుడ్ సినిమాలో జాకీ చాన్?





ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించిన కరాటే కిడ్ ఫ్రాంచైజ్ మరోసారి తెరపైకి రానుంది. మే 30న విడుదల కానున్న కరాటే కిడ్: లెజెండ్స్ చిత్రంలో లెజెండరీ యాక్షన్ హీరో జాకీ చాన్ మిస్టర్ హాన్‌గా తిరిగి కనిపించనున్నారు. ఈ సినిమాలో బెన్ వాంగ్ హీరోగా నటిస్తుండగా, రాల్ఫ్ మాకియో డేనియల్ లారూసో పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సినిమాకు హిందీ డబ్బింగ్‌లో ప్రత్యేక ఆకర్షణ ఏంటంటే, బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ జాకీ చాన్ పోషించిన మిస్టర్ హాన్ పాత్రకు గొంతు ఇవ్వగా, అతని కుమారుడు యుగ్ దేవగణ్ బెన్ వాంగ్ పోషించిన లీ ఫాంగ్ పాత్రకు వాయిస్ ఓవర్‌తో సినీ రంగంలో అడుగుపెడుతున్నారు. తండ్రి-కొడుకు ఇద్దరూ ఒకే అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లో కలిసి పనిచేయడం ఇదే తొలిసారి, ఇది బాలీవుడ్‌లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది.

తాజాగా జాకీ చాన్, బెన్ వాంగ్‌తో కలిసి అజయ్ – యుగ్ దేవగణ్ ఆన్‌లైన్ లో స్పెషల్ ఇంటర్వ్యూ చేసారు. ఈ ఇంటర్వ్యూలో అజయ్ దేవగణ్.. తన తండ్రి వీరు దేవగణ్ గురించి, జాకీ చాన్ గురువు మిస్టర్ మియాగీగురించి మాట్లాడారు. యుగ్ దేవగణ్ తన తండ్రి లేనిదే నేను లేను అని చెప్పాడు. అలాగే అజయ్.. ఇప్పుడు యాక్షన్ సీన్స్ చాలా ఈజీ. మునుపటిలా కేబుల్స్ వాడి గ్రాఫిక్స్ లేకుండా చేసే రోజుల్లో పని చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు టెక్నాలజీ వలన తేలికైంది. కానీ హార్డ్ వర్క్‌కి మాత్రం ఎప్పుడూ ప్రత్యామ్నాయం లేదు అని తెలిపారు. అలాగే బాలీవుడ్‌లో ఓ చిత్రం చేయాలని జాకీ చాన్ అన్నారు.“నీవు ఫైట్ చేస్తావు, నేను డ్యాన్స్ చేస్తా” అని అజయ్‌తో జోక్ చేస్తూ, భవిష్యత్తులో బాలీవుడ్‌లో కలిసి పనిచేయాలనే ఆసక్తిని వ్యక్తం చేశారు. దీంతో వీరిద్దరి కలయికలో ఓ సినిమా రాబోతుందనే వార్తలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# ప్రతి ఇంట్లో జరిగే కథ ఇది.. సీనియర్ హీరో ఆసక్తికర కామెంట్స్




సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘షష్టిపూర్తి’. పవన్ ప్రభ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన, రూపేశ్, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రలను పోషించారు. ఈ మూవీ మే 30న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో బుధవారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ‘48 ఏళ్ల నుంచి నన్ను ఆదరిస్తూ సపోర్ట్ చేస్తున్న ప్రేక్షకులకు, మీడియా మిత్రులకు థాంక్స్. నాకు ఎప్పుడూ మంచి పాత్రలే వస్తున్నాయి. నా వయసుకు తగ్గ పాత్రలే వస్తుండటం నా అదృష్టం. ‘షష్టిపూర్తి’ గొప్ప చిత్రం అవుతుందని ఈ రోజు నా గుండె మీద చేయి వేసుకుని చెబుతున్నా. నేను ఎంతో సంతృప్తిగా ఫీల్ అయిన చిత్రమిది. ఈ సినిమా ట్రైలర్ చూస్తే ఇది ప్రతి ఇంట్లో జరిగే కథ అని అందరికీ అర్థం అవుతుంది. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా ఉంటుంది. తెలుగు వారిని ప్రతిబింబించేలా ఈ మూవీ ఉంటుంది. ‘షష్టిపూర్తి’ చిత్రంలో అన్ని రకాల అంశాలుంటాయి. నవ్విస్తాను, ఏడ్పిస్తాను. ఈ మూవీని చూసిన తరువాత ప్రతీ ఒక్కరూ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి వారిని ప్రేమగా పలకరిస్తారు. ఈ సినిమా కచ్చితంగా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది’ అని చెప్పకొచ్చారు.



# విజయ్ దేవరకొండ ఇంట్లో రష్మిక.. చాలా స్పెషల్ అంటూ పోస్ట్!

పుష్పభామ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా వరుస సినిమాలతో దూసుకెళ్తోంది. పుష్ప-2 తర్వాత వచ్చిన ఛావా మూవీతో సైతం సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. అంతేకాకుండా సల్మాన్ ఖాన్ సరసన సికందర్‌లోనూ మెరిసింది. ప్రస్తుతం నాగార్జున-ధనుశ్ కీలక పాత్రలు పోషిస్తోన్న కుబేరలో కనిపించనుంది. ఈ సినిమాకు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఎప్పుడు సోషల్ మీడియాలో టచ్‌లో ఉండే ముద్దుగుమ్మ తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఎల్లో శారీలో ఉన్న పిక్స్ మరింత గ్లామరస్‌గా ఉన్నాయి. అయితే ఇవీ చూసిన నెటిజన్స్ నెట్టంట భిన్నమైన కామెంట్స చేస్తున్నారు. ఆ ఫోటోలు తీసింది.. మరెవరో కాదు.. బాయ్‌ఫ్రెండ్‌గా భావిస్తోన్న రౌడీ హీరో విజయ్ దేవరకొండ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. రష్మిక తన ఇన్‌స్టాలో రాస్తూ.. "ఈ ఫోటోలన్నీ నాకు ఇష్టమైనవి. ఈ రంగు, ప్రదేశం నాకు చీరను బహుమతిగా ఇచ్చిన అందమైన మహిళ. అంతేకాకుండా ఫోటోగ్రాఫర్.. ఈ ఫోటోలోని ప్రతిదీ నా లైఫ్‌లో భర్తీ చేయలేనివి " అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. అయితే ఈ ఫోటోల్లో ఉన్న బ్యాగ్ గ్రౌండ్ విజయ్ దేవరకొండ ఇంటిలాగే ఉందంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేశారు. ఈ ఫోటోలు కచ్చితంగా విజయ్ దేవరకొండ తీసి ఉంటారని మరొకరు రాసుకొచ్చారు. ఏదేమైనా గతంలో చాలాసార్లు విజయ్ ఇంట్లో ఉన్న ఫోటోలు షేర్ చేసి దొరికిపోయిన రష్మిక.. మరోసారి అలాగే నెటిజన్లకు చిక్కింది. గతేడాది దీపావళి పండుగ సమయంలోనూ రష్మిక.. విజయ్ ఇంటివద్దనే సెలబ్రేట్ చేసుకుంది. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. అయితే గత కొన్నేళ్లుగా రష్మిక-విజయ్‌పై డేటింగ్ రూమర్స్ వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ కూడా క్లారిటీ ఇవ్వలేదు. వీరిద్దరు జంటగా 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాలలో నటించారు.



# కొంపల్లిలో కొత్త బ్రాంచ్ ప్రారంభించిన వీరికి శుభాకాంక్షలు చెబుతూ టాలీవుడ్ దర్శకధీరుడు పోస్ట్

టాలీవుడ్ దర్శకధీరుడు రాజమౌళి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఆల్మోస్ట్ ఈ డైరెక్టర్ తెరకెక్కించిన చిత్రాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టినవే. దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి అంటే మనకు అగ్ర హీరోలు, భారీ బడ్జెట్ మూవీలే గుర్తుకు వస్తాయి. ముఖ్యంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించి బాహుబలి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చి.. మంచి హిట్ అందుకున్నారు. దీంతో పాటుగా డబుల్ హిట్ టాక్ సొంతం చేసుకున్న ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని తెరకెక్కించి విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం రాజమౌళి ప్రముఖ హీరో సూపర్‌స్టార్ మహేష్ బాబుతో జతకట్టారు. రూ. 1000 కోట్ల బడ్జెట్‌తో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ మూవీ కోసం సూపర్‌స్టార్ ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇదంతా పక్కన పెడితే.. జక్కన్న అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటారు. తాజాగా ఈ దర్శకధీరుడు ఓ పోస్ట్ పెట్టారు. “ఆహార రుచి, నాణ్యత అసాధారణంగా బాగున్నాయి. మీరు ఈ ప్రమాణాన్ని కొనసాగిస్తే, మాయాబజార్ ఖచ్చితంగా హైదరాబాద్‌లోని అగ్రశ్రేణి రెస్టారెంట్లలో ఒకటిగా మారుతుంది. కొంపల్లిలో కొత్త బ్రాంచ్ కోసం నిక్కీ, శశాంక్‌లకు శుభాకాంక్షలు” అని క్యాప్షన్ రాసుకొచ్చారు.






# 9 ఏళ్ల తర్వాత టాప్-2లోకి.. ప్లే ఆఫ్స్‌లో బెంగళూరు రికార్డు ఎలా ఉందంటే?

**ఐపీఎల్ 2025 సీజన్ ఆరంభం నుంచి ఆర్సీబీ అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి పాయింట్ల పట్టికలో టాప్-2లో నిలిచింది. అన్ని విభాగాల్లో దుర్భేద్యంగా కనిపిస్తోన్న బెంగళూరు ఈ సారి ఎలాగైనా టైటిల్ సాధించాలనే పట్టుదలతో ఉంది.**

**ప్రతి ఐపీఎల్ సీజన్ ఆరంభంలో ఆర్సీబీ అభిమానుల నోటి నుంచి ఎక్కువగా వినిపించే మాట.. 'ఈసాలా కప్ నమదే' (ఈసారి కప్ మనదే). ఈ సారి ఆ కల నెరవెరే అవకాశముంది. ఐపీఎల్ 2025కు ముందు జట్టులో భారీ మార్పులు చేసిన ఆర్సీబీ .. అన్ని విభాగాల్లో దుర్భేద్యంగా తయారైంది. లీగ్ ఆరంభం నుంచే మేటి జట్లకు షాకిస్తూ వరుసగా విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో టాప్-2లో నిలిచింది. తొమ్మిదేళ్ల తర్వాత బెంగళూరు క్వాలిఫయర్-1కు అర్హత సాధించడం విశేషం. మునుపెన్నడూ లేనంత విధంగా బలంగా కనిపిస్తోన్న బెంగళూరు ఈ సారి టైటిల్ కరవును తీర్చుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఫైనల్ చేరడానికి రెండు అవకాశాలుండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. మరి ఇప్పటివరకు ఆర్సీబీ ఎన్నిసార్లు ప్లే ఆఫ్స్ చేరింది, ఎలాంటి ప్రదర్శన చేసిందో ఓ లుక్కేద్దాం.**



### మూడేళ్లలో రెండుసార్లు మిస్

**తొలి నాలుగు సీజన్లలో మూడు సార్లు ప్లేఆఫ్‌కు చేరిన ఆర్సీబీ.. మూడేళ్ల వ్యవధిలో రెండుసార్లు త్రుటిలో టైటిల్‌ను చేజార్చుకుంది. అప్పట్లో చెన్నై తర్వాత అత్యంత విజయమైన జట్టు బెంగళూరే. తొలి సీజన్‌లో ఏడో స్థానంలో నిలిచిన ఆ జట్టు తర్వాతి సీజన్ (2009)లో అద్భుత ప్రదర్శన చేస్తూ ఫైనల్‌కు చేరింది. సెమీ ఫైనల్‌లో చెన్నైని ఆరు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. కానీ, టైటిల్ పోరులో హైదరాబాద్ చేతిలో 6 పరుగుల తేడాతో ఓటమిపాలై కప్‌ను అందుకోలేకపోయింది. అనంతరం మూడో సీజన్ (2010)లోనూ మెరుగైన ప్రదర్శనతో సెమీస్‌కు చేరింది. అయితే ముంబయి చేతిలో 35 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసి టోర్నీ నుంచి వైదొలిగింది. 2011లో బెంగళూరు జూలు విదిలించింది. గేల్ విధ్వంసంతో వరుసగా ఏడు విజయాలు సాధించింది. 19 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ప్లేఆఫ్‌కు చేరింది. అయితే క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో చెన్నై చేతిలో ఆరు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. అనంతరం ముంబయితో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో అదరగొట్టింది. 43 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరింది. కానీ, చెన్నై చేతిలో బెంగళూరుకు మరోసారి భంగపాటు తప్పలేదు. తుది పోరులో 58 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసి టైటిల్‌ను మరోసారి కోల్పోయింది. 2012, 2013, 2014 సీజన్లలో బెంగళూరు లీగ్ దశను దాటలేకపోయింది. కానీ, 2015లో మూడో స్థానంలో నిలిచి ప్లేఆఫ్‌కు చేరింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్‌ను చిత్తుచిత్తుగా ఓడించింది. కానీ, చెన్నైతో జరిగిన క్వాలిఫయర్-2లో ఆర్సీబీకి చుక్కెదురైంది.**

### సన్ 'రైజింగ్'తో మూడో'సారీ'

**కోహ్లీ భీకర ఫామ్ కొనసాగిండంతో 2016లో ఆర్సీబీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వాలిఫయర్-1లో టేబుల్ టాపర్ గుజరాత్ లయన్స్‌ను మట్టికరిపించి టైటిల్‌పోరుకు అర్హత సాధించింది. అయితే ఆఖరిమెట్టుపై బెంగళూరు మరోసారి బోల్తా పడింది. ఫైనల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 8 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన వార్నర్ సేన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. గేల్, కోహ్లీ మెరుపు అర్ధశతకాలతో ఘనమైన ఆరంభాన్ని అందించడంతో బెంగళూరు గెలుపు దిశగా సాగింది. కానీ వారిద్దరు ఔటవ్వడంతో 200 పరుగులకు పరిమితమై మూడోసారి త్రుటిలో టైటిల్‌ను మిస్ చేసుకుంది.**

### ఆరు సీజన్లలో ఐదుసార్లు

**2017, 18, 19 సీజన్లలో పేలవమైన ప్రదర్శనతో లీగ్ దశకే పరిమితమైన బెంగళూరు తర్వాత గొప్పగా పుంజుకుంది. 2020 నుంచి ఇప్పటివరకు 2023లో తప్ప మిగిలిన అన్ని సీజన్లలో ప్లే ఆఫ్స్‌కు చేరింది. అయినా, బెంగళూరుకు ఒక్కసారి కూడా అదృష్టం కలిసిరాలేదు. 2020లో సన్‌రైజర్స్ చేతిలో, 2021లో కోల్‌కతా చేతిలో ఓటమిపాలై ఎలిమినేటర్ మ్యాచ్‌ల్లోనే నిష్క్రమించింది. 2022లో ఎలిమినేటర్ మ్యాచ్‌లో లఖ్‌నవూపై గెలిచిన బెంగళూరు క్వాలిఫయర్-2లో రాజస్థాన్ చేతిలో ఓడింది. గత సీజన్‌లో చివరి లీగ్ మ్యాచ్‌లో చెన్నైపై గెలిచి ప్లే ఆఫ్స్‌కు చేరుకున్న ఆర్సీబీకి.. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ షాకిచ్చింది. దీంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది.**

**ఈ సారి అదిరే ఆటతో టాప్-2లో నిలిచిన బెంగళూరు..**

**టైటిల్ కలను సాకారం చేసుకోవాలంటే తొలుత బలమైన పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించి ఫైనల్‌లో అడుగుపెట్టాలి. క్వాలిఫయర్-1లో ఏదైనా తేడా కొడితే మరో అవకాశం ఉన్నా పరిస్థితి అంతవరకు రాకుండా చూసుకోవడం ఉత్తమం. ఎందుకంటే ఎలిమినేటర్ మ్యాచ్ ఆడబోతున్న గుజరాత్, ముంబయి జట్లను తీసిపారేయడానికి వీల్లేదు.**



## లఖ్‌నవూపై ఆర్సీబీ విజయం.. ఒకే మ్యాచ్‌లో కోహ్లీ 3 రికార్డులు

**లఖ్‌నవూతో మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఏకంగా 3 రికార్డులు సాధించాడు.**

ఈ ఐపీఎల్ సీజన్ ఆరంభం నుంచి అద్భుత ప్రదర్శన చేస్తూ ఇప్పుడు క్వాలిఫయర్ 1 పోరుకు చేరుకుంది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఈ సీజన్‌లో ఆ జట్టు స్టార్ బ్యాటర్, ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీ అద్భుత ఇన్నింగ్స్‌లతో అలరిస్తున్నాడు. లీగ్ దశలో చివరిదైన లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌లో అర్ధశతకంతో రాణించిన కింగ్.. ఈ ఒక్క మ్యాచ్‌లోనే ఏకంగా 3 రికార్డులు సాధించాడు.

టీ20ల్లో ఒక ఫ్రాంఛైజీ తరఫున 9000 పరుగుల మైలురాయి దాటిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ నిలిచాడు. ఐపీఎల్‌లో ఐదు సార్లు 600 పరుగులు చేసిన బ్యాటర్‌గా, అత్యధిక అర్ధశతకాలు బాదిన ఆటగాడిగా విరాట్ రికార్డులు నెలకొల్పాడు.

**228 ఉఫ్.. అదిరే విజయంతో టాప్-2లోకి ఆర్సీబీ**

టీ20ల్లో ఆర్సీబీ (RCB) తరఫున కోహ్లీ 9000లకు పైగా పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో 257 ఇన్నింగ్స్‌లో 8,606 పరుగులు చేసిన అతడు, సీఎల్‌టీ20 (ఛాంపియన్ లీగ్ టీ20)లో 14 ఇన్నింగ్స్‌లో 424 రన్స్ సాధించాడు. మొత్తంగా ఆర్సీబీ తరఫున 271 ఇన్నింగ్స్‌ల్లో 9,030 పరుగులు చేశాడు. ముంబయి తరఫున రోహిత్ శర్మ 6060 రన్స్ నమోదు చేశాడు.

లఖ్‌నవూతో మ్యాచ్‌లో కోహ్లీ హాఫ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. 27 బంతుల్లో 54 పరుగులు చేసిన విరాట్.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. డేవిడ్ వార్నర్‌ను (62 హాఫ్ సెంచరీలు) దాటి 63తో అగ్ర స్థానంలోకి దూసుకెళ్లాడు. ఇప్పటివరకు ఈ సీజన్‌లో విరాట్ ఎనిమిది హాఫ్ సెంచరీలు బాదేశాడు. అంతకుముందు 2016 సీజన్‌లో 11, 2023 సీజన్‌లో 8 అర్ధశతకాలు సాధించాడు.

ఐపీఎల్ చరిత్రలో ఐదుసార్లు 600+ పరుగులు చేసిన ఆటగాడిగానూ కోహ్లీ రికార్డు లిఖించాడు. 2013, 2016, 2023, 2024, 2025 సీజన్లలో అతడు 600లకు పైగా స్కోర్లు చేశాడు. కేఎల్ రాహుల్ నాలుగు సార్లు (2018, 2020, 2021, 2022) ఈ మార్క్ దాటగా.. క్రిస్ గేల్ మూడు సార్లు (2011, 2012, 2013), డేవిడ్ వార్నర్ మూడు సార్లు (2016, 2017, 2019) 600+ స్కోర్లు అందుకున్నారు.

**విరాట్-అనుష్క ఫ్లయింగ్ కిస్‌లు..**

లఖ్‌నవూతో మ్యాచ్‌లో విజయం సాధించిన ఆర్సీబీ టాప్2లోకి దూసుకెళ్లి క్వాలిఫయర్1కు అర్హత సాధించింది. మ్యాచ్ అనంతరం ఆర్సీబీ సంబరాల్లో ఉండగా.. కోహ్లీ మైదానం నుంచే గ్యాలరీలో ఉన్న తన సతీమణి అనుష్క శర్మను చూస్తూ గాల్లో ముద్దులు విసిరాడు. ఆమె కూడా ఆనందంతో ఫ్లయింగ్ కిస్ ఇచ్చింది.




## ఇంగ్లాండ్ టూర్ మా అందరికీ పరీక్ష.. అతిపెద్ద సవాల్ అదే: శార్దూల్ ఠాకూర్

**టీమ్ఇండియా త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. ఈ టూర్ గురించి భారత ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ మాట్లాడాడు.**

టీమ్ఇండియా త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా భారత జట్టు బరిలోకి దిగుతోంది. ఇటీవల వీరిద్దరూ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అనంతరం శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా, రిషభ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియమిస్తూ ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు సెలక్టర్లు జట్టును ఎంపిక చేశారు. ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ చాలా కాలం తర్వాత జట్టులోకి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ టూర్ గురించి శార్దూల్ ఠాకూర్ మాట్లాడుతూ రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్‌పై స్పందించాడు. ఈ ఫార్మాట్‌లో మునపటిలా జట్టుకు సహకారం అందించలేమని భావించి వారు రిటైర్మెంట్ తీసుకొని ఉండొచ్చని అభిప్రాయపడ్డాడు.

''కోహ్లీ, రోహిత్ ఆటలో అత్యంత సీనియర్ వ్యక్తులు. అయితే, టెస్టులకు వీడ్కోలు పలకడం అనేది వారి వ్యక్తిగతమైన నిర్ణయం. మునుపటిలా టెస్టుల్లో ఆడలేమని భావించి వారు రిటైర్మెంట్ ప్రకటించి ఉండొచ్చు. చుట్టూ సీనియర్ ఆటగాళ్లు ఉన్నప్పుడు చాలా రక్షణ ఉంటుంది. జట్టులో సీనియర్, జూనియర్ ఆటగాళ్ల మేళవింపు ఉండటం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ప్రస్తుతం జట్టులో ఉన్న వాళ్లలో రవీంద్ర జడేజా అత్యంత అనుభవజ్ఞుడు. ఈ పర్యటన కొత్తగా నాయకత్వ బాధ్యతలు అందుకున్న వారితో పాటు అందరికీ పరీక్షగా నిలవనుంది. ఇది సరికొత్త సవాలు. కానీ, మాకు ప్రతిభావంతులైన ఆటగాళ్లున్నారు. యంగ్ ప్లేయర్స్ తమదైన ముద్ర వేయడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. ఇంగ్లాండ్‌లో వాతావరణమే అతిపెద్ద సవాలు అని భావిస్తున్నా. అక్కడ ఒకే రోజే మూడు రకాల వాతావరణాలను చూడవచ్చు. అకస్మాత్తుగా చలేస్తుంది. కాసేపటికే సూర్యుడు బయటికి రావడంతో వాతావరణం వేడిగా మారుతుంది. మళ్లీ కొద్దిసేపటికే ఆకాశం మేఘావృతమై చినుకులు పడతాయి' అని శార్దూల్ ఠాకూర్ వివరించాడు.



## కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తా: రిషభ్ పంత్

**భారతజట్టు త్వరలో ఇంగ్లండ్ టూర్ మొదలుపెట్టనుంది. దానిలో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో తాను కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తానని పంత్ అంటున్నాడు.**

భారతజట్టు త్వరలోనే ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ నేపథ్యంలో తాను కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తానని పంత్ అంటున్నాడు. చిన్న విరామం తర్వాత తిరిగి ఇంగ్లండ్‌తో అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోసం సన్నద్ధమవుతా అని వివరిస్తున్నాడు. ఇంగ్లండ్ టూర్ నేపథ్యంలో ఇటీవలే భారత జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ , వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరపున పెద్దగా రాణించని పంత్ మంగళవారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ బాదాడు. 61 బంతుల్లో 118 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో ఇంగ్లండ్ పర్యటనకు ముందు తిరిగి లయ అందుకోవడం టీమ్ఇండియాకు శుభపరిణామం అని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'ఐపీఎల్ సీజన్ త్వరలో ముగియబోతోంది. తర్వాత టీమ్ఇండియా, ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కాబోతోంది. ఈ నేపథ్యంలో నేను కొద్ది రోజులు క్రికెట్ ఆలోచనల నుంచి దూరంగా ఉంటా. తర్వాత ఇంగ్లండ్‌తో టెస్ట్‌లకు సన్నద్ధమవుతా. ప్రతి మ్యాచ్‌లోనూ బాగానే ఆడాలని అనుకుంటాను. కానీ అన్నిసార్లూ అలా జరగదు. ఆర్సీబీతో మ్యాచ్‌లో నాకు మంచి ప్రారంభం లభించింది. దాన్ని నేను భారీ స్కోర్‌గా మలచాలి అనుకున్నాను. అలాగే నేను ఇప్పటికీ ఉత్తమ ఆటగాళ్ల నుంచి నిరంతరం నేర్చుకుంటూనే ఉంటా' అని రిషభ్ పంత్ తన మనసులోని మాటల్ని బయటపెట్టాడు.





## దినేశ్ కార్తిక్ మాటలు నాలో స్ఫూర్తిని నింపాయి: జితేశ్ శర్మ

**దినేశ్ కార్తిక్ చెప్పిన మాటలతో ప్రభావితమై అద్భుతంగా బ్యాటింగ్ చేసినట్లు లఖ్‌నవూతో మ్యాచ్ అనంతరం ఆర్సీబీ తాత్కాలిక కెప్టెన్ జితేశ్ శర్మ అన్నాడు.**

ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ జట్టు 20 ఓవర్లకు మూడు వికెట్లు నష్టపోయి 227 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బెంగళూరు 18.4 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 230 రన్స్ చేసింది. లఖ్‌నవూ మీద ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 33 బంతుల్లోనే 85 పరుగులు చేసి ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించిన జితేశ్ శర్మ 'ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్'గా నిలిచాడు. తాను బ్యాటింగ్‌కు వెళ్లడానికి ముందు తమ మెంటార్ దినేశ్ కార్తిక్ చెప్పిన మాటలే స్ఫూర్తిని నింపాయని జితేశ్ అన్నాడు.

కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆర్సీబీ 123 పరుగుల వద్ద 4 వికెట్లు కోల్పోయింది. ఛేజ్ మాస్టర్‌గా పేరున్న విరాట్ కోహ్లీ 12వ ఓవర్లో తన వికెట్ కోల్పోయాడు. అప్పుడు క్రీజులోకి జితేశ్ వచ్చాడు. అక్కడి నుంచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. 257.58 స్ట్రైక్‌రేట్‌తో 85 పరుగులు చేశాడు. మయాంక్ అగర్వాల్‌తో కలిసి 107 రన్స్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనపై మ్యాచ్ అనంతరం జితేశ్ ఆనందం వ్యక్తం చేశాడు. 'నా సంతోషాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నా. ఇలా ఆడానన్న విషయాన్ని ఇంకా నమ్మలేకపోతున్నా. విరాట్ కోహ్లీ అవుట్ అయిన తర్వాత బ్యాటింగ్‌కు వెళ్లాను. మా మెంటార్ దినేశ్ కార్తిక్.. 'బాగా ఆడి.. జట్టును గెలిపించు' అని సూచించాడు. ఆ మాటలే నాలో స్ఫూర్తిని నింపాయి. నేను తర్వాత మ్యాచుల్లో కూడా ఇదే ఆటతీరును కొనసాగించే ప్రయత్నం చేస్తాను' అని జితేశ్ శర్మ వివరించాడు.